
టీడీపీ ప్రభుత్వ హయాంలో రహదారి లేక గుర్రాలపై ప్రయాణం సాగిస్తున్న బూసిపుట్టు గిరిజనులు (నాడు)


వైఎస్సార్‌సీపీ పాలనలో రూ.16 కోట్లతో నిర్మించిన బూసిపుట్టు తారురోడ్డు (నేడు)


పాడేరులో జిల్లా ఆస్పత్రి భవనం (నాడు)



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అత్యాధునిక హంగులతో పాడేరు జిల్లా ఆస్పత్రి (నేడు)

ప్రగతి చూడండి.. ఓటెయ్యండి

- టీడీపీ ప్రభుత్వ హయాంలో అరకు, పాడేరు నియోజకవర్గాల్లోని గ్రామాల్లో కనీస సౌకర్యాలు కరవు
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి
- శివారు గ్రామాల్లోనూ మౌలిక సదుపాయాలు
- కోట్ల రూపాయలతో రహదారులు
- మెరుగుపడిన రవాణా
- ఆనందంలో గిరిజనం

అనంతగిరి: రెండు తెలుగురాష్ట్రాల విభజన తరువాత 2014లోని అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం గిరిజన గ్రామాలపై సవతితల్లి ప్రేమను చూపించింది. అప్పట్లో చంద్రబాబు హయాంలో కనీస మౌలిక సదుపాయలు లేక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యం, వైద్య, తాగు నీటి, రోడ్ల నిర్మాణాలపై దృష్టి సారించకపోవడం


నాడు-నేడు ద్వారా రూపుదిద్దుకుంటున్న అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల


రూ.45 లక్షలతో నిర్మించిన బొర్రా సచివాలయం

గిరిజనుల నుంచి విమర్శలపాలైంది. గత ఎన్నికల్లో టీడీపీ అరకు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో కోట్లాది రుపాయాలను ఖర్చుచేసి, పర్యాటకంగా, గిరిజన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానంటూ మాటాలతో మాయచేసింది. ఆ తరువాత హామీలను గాలికొదిలేసింది..రోడ్లు లేక డోలీమోతలే దిక్కుగా మారాయి.. సకాలంలో వైద్యం అందక అమాయక గిరిజనులు మృత్యువాత పడిన సందర్భాలు కోకొల్లలు..అదంతా గతం... వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ప్రతి గ్రామానికి రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం తదితర మౌలిక సదుపాయాలను కల్పించింది..


జీలుగులపాడు గోస్తనీ నదిపై పడవ ప్రయాణం (నాడు)

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోని గిరిజన గ్రామాలకు మేలు

2019లోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, గిరిజన గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. గిరిజన గ్రామాల్లో మొదటిగా నెలకొన్న సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ద్వారా తెలుసుకుని, విద్య, వైద్యం, రోడ్లు,డ్రైనేజీ, సీసీరోడ్లు, వంతెనలు, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెలనెస్‌సెంటర్లు, తాగునీటి సదుపాయాలు కల్పించడంలో పెద్ద ఎత్తున నిధులు విడుదల చేశారు. అరకు నియోజకవర్గంలోని డీబీటీ నాన్ డీబీటీ కింద సుమారు రూ.3 కోట్లను ప్రభుత్వం ఖర్చుచేసింది. గిరిజన గ్రామాల అభివృద్ధికి నాంది పలికింది.

టీడీపీ హయాంలో పరిష్కారం కాని సమస్యలు

- అరకులోయ మండల కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాల నిర్మాణానికి హామీ ఇచ్చిన టీడీపీ పాలకులు గాలికి వది లేశారు.
- అనంతగిరి మండలంలో జీలుగులపాడు సమీపంలోని గోస్తనీ నదిపై వంతెన నిర్మాణానికి హామీ ఇచ్చి, మరచిపోయారు.
- సారవానిపాలెం వంతెన నిర్మాణంపై హామీలు గెడ్డలు కలిసిపోయాయి.
- జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రం సమస్యపై ఏజెన్సీ పర్యటన వచ్చిన మంత్రులు అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావుకు వినతులచ్చినా సమస్య పరిష్కారం కాలేదు.
- ముంచంగిపుట్టు మండలం మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు... బుంగాపుట్టు, బూసిపుట్టు, రంగబయలు గ్రామాల్లో రోడ్లు సదుపాయలపై హామీలను మరిచింది.
- ముంచంగిపుట్టు మండలంలోని కిలగాడ పీహెచ్‌సీ నిర్మాణం చేపడతమంటూ హామీలను ఇచ్చిన, వాటిని విస్మరించారు.
- హుకుంపేట- కామయ్యపేట మీదుగా ఒడిశా సరిహద్దు ప్రాంతానికి ప్రధాన రహదారితో పాటు పెదబయల పెదబయులు మండలం రూడకోట- జామిగుడ రహదారి నిర్మాణాన్ని టీడీపీ పాలకులు మరిచారు.


రూ. 2.2 కోట్లతో నిర్మాణంలో ఉన్న జీలుగులపాడు వంతెన (నేడు)

వైఎస్సార్‌సీపీ పాలనలో అభివృద్ధి పనులు

నియోజకవర్గంలో రహదారి, వంతెనలు తదితర 1331 పనులకుగా 592.04 కోట్ల రూపాయలను వైఎస్సార్‌సీపీ వెచ్చించింది.

- నాడు-నేడు కింద ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం మొదటి, రెండో విడతలోని రూ.130 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో నియోజకవర్గంలోని మొత్తంగా 500పైగా పాఠశాలలు అభివృద్ధి చెందాయి.
- అరకులోయ కేంద్రంలోని కేంద్ర సహకారం రాష్ట్ర ప్రభుత్వం చొరవతో రోషా నిధులు రూ.12 కోట్లుతో మహిళ డిగ్రీ కళాశాల నిర్మాణం పూర్తయింది. మరికొద్దిరోజుల్లో అందుబాటులోకి రానుంది.
- అనంతగిరి మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పరీక్ష కేంద్రం ఏర్పాటుచేయడంతో దశాబ్దాల విద్యార్థుల సమస్య పరిష్కారమైంది.
- బుంగాపుట్టు, బూసిపుట్టు, రంగబయలు గ్రామాలకు రూ.46 కోట్లతో తారురోడ్లు నిర్మాణంతో 80 గ్రామాలకు మేలు జరిగింది.
- పెదబయల మండలం రూడకోట నుంచి జామిగుడ ఒడిశా సరిహద్దు వరకు రూ.17 కోట్లతో తారురోడ్డు నిర్మాణం చేపట్టారు. దీంతో ఆయా గ్రామాలకు మేలు జరిగింది.
- కిలగాడ పీహెచ్‌సీ రూ.కోటి రుపాయలతో నిర్మించి, కిలగాడ, బంగారుమెట్ట, దారెల, పెదగూడ, వనభసింగి ఈ ఐదు పంచాయతీలకు ఎంతో ఉపయోగంగా ఉంది.
- హుకుంపేట- కామయ్యపేట మీదుగా ఒడిశా


పాడేరులో రూ.500 కోట్లతో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల


ముంచంగిపుట్టు రూ.80 లక్షలతో నిర్మించిన కిలగాడ పీహెచ్‌సీ

పాడేరు: నియోజకవర్గంలోని గిరిజన గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారిపోయింది. స్వాతంత్ర్య భారతంలో గిరిజన గ్రామాల అభివృద్ధిని 2019 సంవత్సరానికి ముందు పాలించిన పాలకులు పూర్తిగా విస్మరించారు. దీంతో నియోజకవర్గంలోని మారుమూల గిరిజన గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంగా నిలిచిపోయింది. గిరిజన ప్రాంత అభివృద్ధిని, గిరిజన సంక్షేమాన్ని అనాటి ప్రభుత్వాలు, పాలకులు విస్మరించారు. కానీ 2019లో జరిగిన ఎన్నికల్లో అఖండ విజయంతో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గిరిజన గ్రామాల అభివృద్ధి, వారి సంక్షేమానికి పూర్తి చర్యలు చేపట్టింది. పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలో గతంలో ఎన్నడు అభివృద్ధి ఈ ఐదేళ్ల కాలంలో చేసి చూపించారు. ఐదేళ్లలో ఇంత మార్పును స్థానిక ప్రజలు ఎవ్వరు ఊహించలేకపోతున్నారు.

హామీలను విస్మరించిన టీడీపీ

- పోడు సాగు చేస్తున్న ప్రతి గిరిజన కుటుంబానికి ఆర్వోఎఫ్ఆర్ ద్వారా పోడు పట్టాలు ఇస్తామని ప్రకటించి తమ ఐదేళ్ల కాలంలో ఏ ఒక్క గిరిజనుడికి కూడా ఎకరం భూమి పట్టా కూడా ఇవ్వలేదు.
- కిల్లంకోట వెళ్లే మార్గంలోని హై లెవెల్ వంతెన నిర్మిస్తామని, పక్కా రోడ్డు ఏర్పాటు చేసి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీ పూర్తిగా గాలికి వదిలేశారు.


పాడేరులో రూ.20 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం

- ఏజెన్సీలో గిరిజనులు సాగు చేస్తున్న వ్యవసాయ ఉత్పత్తులకు, సేకరిస్తున్న అటవి ఉత్పత్తుల కోసం నియోజకవర్గంలో కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేస్తామని, మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీను నేరవేర్చకుండా విస్మరించారు.
- అంతరాష్ట్ర రహదారి అయిన జీకే వీధి నుండి సీలేరు వెళ్లే ప్రధాన రహదారిని అభివృద్ధి చేస్తామని చేయలేదు.
- ప్రధానంగా గిరిజన గ్రామాలకు రహదారులు, రవాణ సౌకర్యం కల్పించలేదు. తాగునీటి సమస్యలను తీర్చలేదు.

6. పాడేరు కేంద్రంగా గిరిజన బీఈడీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీను నెరవేర్చలేదు.

వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిన అభివృద్ధి పనులు

1. గిరిజన ప్రాంతానికి ప్రధానమైన ఆరోగ్య సమస్యలను తీర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులను విడుదల చేసింది. ఇందులో భాగంగా జిల్లా కేంద్రమైన పాడేరులో ఏకంగా రూ.500కోట్లతో మెడికల్ కళాశాల నిర్మాణం చేపడుతోంది. ప్రస్తుతం నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయి.
2. చింతపల్లి మండల కేంద్రంలో చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు మండలాల పరిధిలోని ప్రజల ఆరోగ్య అవసరాల కోసం ప్రస్తుతం చింతపల్లిలో ఉన్న సామాజిక ఆస్పత్రిని విస్తరిస్తున్నారు. రూ.20కోట్లతో 100 పడకల ఆస్పత్రిని నిర్మిస్తున్నారు.
3. కొయ్యూరు మండలం డౌనూరులో రూ.3.50కోట్లతో కాఫీ పల్పింగ్ యూనిట్లను నెలకోల్పుతున్నారు.
4. రూ.5కోట్లతో నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని గిరిజన గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం జరిగింది.
5. మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతమైన కిల్లంకోట మార్గంలోని కోడిమామిడి గెడ్డ వద్ద రూ.2.30కోట్లతో హై లెవెల్ వంతెన నిర్మాణం చేపడుతున్నారు.


చింతపల్లి మండలం అంతర్ల గ్రామానికి రహదారి (నాడు)


వైఎస్సార్‌సీపీ పాలనలో నిర్మించిన సీసీ రోడ్డు (నేడు)

6. పాడేరు జిల్లా వ్యాప్తంగా సుమారు రూ.400కోట్లతో 2061 సెల్ టవర్ల నిర్మాణం చేపడుతున్నారు. ఇందులో సగానికి పైగా నిర్మాణాలు పూర్తి కావడంతో గిరిజనుకు సెల్ సేవలు అందుబాటులోకి వచ్చాయి.
7. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని 109 పంచాయతీల పరిధిలో 99 గ్రామ సచివాలయాలను నెలకోల్పారు. ఒక్కో గ్రామ సచివాలయానికి రూ.40లక్షల చొప్పున రూ.39.60కోట్లతో గ్రామ సచివాలయల భవనాలు నిర్మించారు.
8. గిరిజన రైతులు సాగుచేస్తున్న సేంద్రియ కాఫీ సాగును ప్రోత్సహించేందుకు, మార్కెటింగ్ సదుపాయం, కోల్డ్ స్టోరేజీల సౌకర్యం కోసం చింతపల్లి, జీకే వీధి, జి.మాడుగుల మండలాల్లో సుమాతు రూ.20కోట్లతో కాఫీ పల్పింగ్, ప్రోసెసింగ్ యూనిట్లను నెలకోల్పుతున్నారు.
9. గిరిజన రైతుల కోసం నియోజకవర్గంలోని చింతపల్లి మండల కేంద్రంలో రూ.80లక్షలతో అగ్రీ టెస్టింగ్ ల్యాబ్‌లను నెలకోల్పారు.
10. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 40 వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి ఒక్కో రైతు భరోసా కేంద్రం నిర్మాణానికి రూ.20లక్షలు వెచ్చించారు.
11. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, ఆస్పత్రులకు ఒక్కో దానికి రూ.40లక్షలు వెచ్చించి నాడు-నేడు పథకం ద్వారా కొత్త రూపును తీసుకువచ్చారు.

క్లుప్తంగా

వాహనాల తనిఖీలు


లంబసింగి వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

చింతపల్లిరూరల్: ఎన్నికల వేళ పోలీసులు భద్రత కట్టుదిట్టం చేశారు. ఇందులో భాగంగా మండలంలో ఆదివారం సీఐ రమేష్, ఎస్ఐ అరుణ్‌కిరణ్ ఆధ్వర్యంలో చింతపల్లి, లంబసింగి కూడలి వద్ద వాహనాలు తనిఖీలు చేపట్టారు. మారుమూల ప్రాంతాలనుబాంబ్ స్క్వాడ్‌లతో తనిఖీలు చేశారు.ఈ మేరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సీఐ రమేష్ తెలిపారు.

గంగాలమ్మతల్లి గుడి నిర్మాణానికి విరాళాలు


మూలపేటలోని గంగాలమ్మతల్లి గుడికి విరాళం అందజేస్తున్న భక్తులు

మునగపాక: మండలంలోని మూలపేటలో నిర్మిస్తున్న గంగాలమ్మ తల్లి ఆలయానికి భక్తులు విరాళాలు అందజేస్తున్నారు. ఆదివారం మునగపాకకు చెందిన ధర్మ జగన్నాథ రావు-అచ్యుతగౌరీ దంపతులు రూ.5116, వెలగా ధర్మసూరి అప్పలనాయుడు-పద్మలత దంపతులు రూ.5116, గంగ సూరప్పారావు-కుమారి దంపతుల కుమారులు రమేష్,లీలా మహేష్‌లు రూ.11,111 నగదును విరాళంగా అందజేశారు.

నాడు వెలవెల..నేడు కళ కళ


రాళ్లు, రప్పలతో చట్లవాత రోడ్డు (నాడు)


రూ.1.5కోట్లతో నిర్మించిన చట్లవాత రహదారి (నేడు)

- వైఎస్సార్‌సీపీ పాలనలో రంపచోడవరంలో అభివృద్ధి పనులు
- కోట్లాది రూపాయలతో రహదారులు, కల్వర్టులు, వంతెనల నిర్మాణం
- ఆనందంలో గిరిజనులు

రంపచోడవరం: టీడీపీ ప్రభుత్వ పాలనలో రంపచోడవరం నియోజకవర్గంలో కనీస అభివృద్ధి జరగలేదు. దీంతో గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కరువయ్యాయి. దశాబ్దాల తరబడి గిరిజనులు సమస్యలతో సతమతమయ్యారు. చంద్రబాబు పాలనలో రంపచోడవరం నియోజకవర్గం అభివృద్ధికి దూరమైంది. గిరిజన ప్రాంత అభివృద్ధిని, గిరిజన సంక్షేమాన్ని అనాటి ప్రభుత్వాలు, పాలకులు విస్మరించారు. వైఎస్సార్‌సీపీ పాలనలో కోట్లాది రూపాయలతో నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి పనులు చేపట్టింది. శివారు గ్రామాల్లోనూ ప్రగతి సంతరించుకుంది.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో గిరిజన గ్రామాల్లో అభివృద్ధి

2019లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిజన గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది.గిరిజన గ్రామాల్లో సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ద్వారా తెలుసుకుని విద్య వైద్యం, రోడ్డులు, డ్రైనేజీ, సీసీ రోడ్డులు, వంతెనలు, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లు తాగునీటి సదుపాయాలు కల్పిచండంలో పెద్ద ఎత్తున నిధులు విడుదల చేశారు. రంపచోడవరం నియోజకవర్గంలోని ఐదేళ్లలో రూ. 1500 కోట్లు అభివృద్ధి, సంక్షేమ కోసం ఖర్చు చేసింది. గిరిజన గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు.

టీడీపీ హయంలో పరిష్కారం కాని సమస్యలు :

- రంపచోడవరం ఏరియా ఆస్పత్రి వంద పడకలు చేసినట్లు జీవో విడుదల చేసిన టీడీపీ నాయకులు విస్మరించారు.
- కొండల కాలువలపై వంతెనలు నిర్మాణం జరగలేదు.
- పాతకోట- మంగంపాడు రోడ్డు నిర్మాణాన్ని మరిచారు.
- ఏజెన్సీ ప్రధాన కేంద్రమైన రంపచోడవరంలో కూడా కనీస అభివృద్ధి జరగేలేదు.
- వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిన అభివృద్ధి పనులు
- రంపచోడవరంలో రూ.49.24కోట్ల వ్యయంతో మల్టీపర్పస్ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి.
- కొత్తగా ప్రాథమిక ఆరోగ్యం కేంద్రాల నిర్మాణం
- మారేడుమిల్లి-గుర్తేడు రోడ్డు, పుల్లంగి రహదారి నిర్మాణం
- ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు
- రంపచోడవరంలో డిగ్రీ కళాశాలకు అదనపు భవనాల నిర్మాణం
- చింతూరు ఏరియా ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు
- రంపచోడవరంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసూతి సేవల కోసం ప్రత్యేక భవనం నిర్మాణం
- వెలమలకోట నుంచి ఊట్ల రోడ్డు మంజూరు



వై.రామవరంలో రూ.40లక్షలతో గ్రామ సచివాలయం


చింతూరు ఆశ్రమ పాఠశాల


చింతూరు పాఠశాల (నాడు)


పాఠశాలలో డిజిటల్ బోధన (నేడు)

ఉరుములు, మెరుపులతో భారీ వర్షం


రాజవొమ్మంగిలో కురుస్తున్న వర్షం


సీలేరులో కురుస్తున్న వర్షం


జి.మాడుగులలో కురుస్తున్న వర్షం

జి.మాడుగుల/రాజవొమ్మంగి/సీలేరు: జి.మాడుగులు, రాజవొమ్మంగి మండలాలతో పాటు సీలేరులో ఆదివారం భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపుల భయంకర శబ్దాలతో ఆదివారం కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షం వల్ల సీలేరులో సంతకు వచ్చిన వారు, వ్యాపారులు ఇబ్బందులు పడ్డారు. గెడ్డలు, వాగులు పొంగి ప్రవహించాయి. ఎండలతో ఇబ్బందులు పడ్డ ప్రజానీకం వర్షాలకు సేదతీరారు. పొలాల్లో నీరు చేరడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వైద్య పరీక్షలు తప్పని సరి

అనకాపల్లి: మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి వ్యక్తి వయస్సుతో సంబంధం లేకుండా వైద్యుల సూచనల ఏడాదికి రెండు సార్లు మేరకు వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఎన్టీఆర్ వైద్యాలయం విశ్రాంతి వైద్యుడు డి.సాంబమూర్తి తెలిపారు. స్థానిక సీటీయూ కార్యాలయంలో ప్రజా ఆరోగ్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య వేదికను 2016లో స్థాపించినట్టు చెప్పారు. ఈ వేదిక ఆధ్వర్యంలో ప్రతి రెండు నెలలకు ఒకసారి ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు మీనేంద్ర కుమార్, వేదిక సభ్యులు, రోగులు పాల్గొన్నారు.


మందులు అందజేస్తున్న డాక్టర్ సాంబమూర్తి

తరలిన విద్యార్థులు.. వర్సిటీ నిర్మానుష్యం

ఏయూ క్యాంపస్: ఓటు వేసేందుకు విద్యార్థులు తమ స్వగ్రామాలకు తరలి పోవడంతో ఆంధ్ర విశ్వవిద్యాలయం బోసిపోయింది. వర్సిటీ రహదారులు నిర్మానుష్యంగా దర్శనమిచ్చాయి. నార్త్ క్యాంపస్‌ను పూర్తిగా ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు వినియోగిస్తున్నారు. సౌత్ క్యాంపస్ మాత్రం విద్యార్థులు లేక బోసిపోయింది. దీనికి తోడు రెండో శనివారం, ఆదివారం కలసి రావడంతో వర్సిటీ మొత్తం ఖాళీ అయిపోయింది.


నిర్మానుష్యంగా ఏయూ పరిపాలన భవనానికి వెళ్లే మార్గం